Vol. VII.
No. 1

23rd June, 1960
Thursday
2 Asadha 1882 S. E.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

Official Report

PART II - Proceedings other than Questions and Answers

CONTENTS

	PAGES
Announcement re: Governor's Address ...	1- 2
Business of the House ...	2- 3
Announcements re: ...	3- 5
Resignation of Sri Mehdi Nawaz Jung	
Nominations to the Business Advisory Committee	
Nominations to the Panel of Chairmen	
Nominations to the Petitions Committee	
Nominations to the Committee on Government Assurances	
Papers laid on the Table of the House	5- 6
Notification containing an Ad hoc Regulation in accordance with clause (5) of Article 320 of the Constitution.	
Amendment to the Madras Public Service Commission Regulations, 1950.	
Finance Accounts of the Government of Andhra Pradesh for 1957-58 and the Audit Report 1958.	
The Hyderabad Gram Panchayats (Andhra Pradesh Amendment) Ordinance, 1960.	
Presentation of the Joint Select Committee Report on the Andhra Pradesh Ceiling on Agricultural Holdings Bill 1958. ...	6-
Presentation of the Select Committee Report on the Andhra Pradesh Non-Agricultural Lands Assessment Bill, 1959. ...	6-
Presentation of the Report of the Andhra Pradesh Regional Committee on the Hyderabad Gram Panchayats (Andhra Pradesh Amendment) Bill, 1960.	6- 7
Motion on Address by the Governor	7-28

Note :—*at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

Printed By Nagarjuna Printing Works, Hyderabad.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[Part II – Proceedings other than Questions and Answers]

OFFICIAL REPORT

First day of the Tenth Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 23rd June, 1960.

The House met at Half Past Eight of the Clock

(*Mr. Speaker in the Chair*)

[Questions and Answers.]

(See Part I)

ANNOUNCEMENT

re : Governor's Address

Mr. Speaker : I have to acquaint the House that on the afternoon of yesterday i. e., on 22nd June, 1960, the Governor was pleased to make a speech to the Members of this House of which I had for greater accuracy obtained a copy and placed it on the Table of the House yesterday. The amendments to the motion of Thanks to the Governor's Address will be received by the Secretary upto 5-00 p. m. today (23—6—60). The amendments given notice of will be taken up on the 24th June, 1960.
నిన్న మధ్యాహ్నం జాయింట్ సెషన్‌లో గవర్నరుగారు ఉపన్యాసం ఇచ్చిన సంగతి తమందరకు తెలుసు. ఆ ఉపన్యాసం తమందరకు నిన్ననే అందజేయబడింది. దానిపై గౌరవ సభ్యులు సవరణలు ఇవ్వదలచుకొంటే ఈ రోజు సాయంత్రం 5 గంటలలోపు ఆఫీసులో దాఖలుచేయాలని తెలియజేస్తున్నాను. సవరణలను కలిపి

రేపటినుండి చర్చలు జరుపుకొందాము. ఈ రోజు గవర్నరుగారి ఉపన్యాసమునకు అభినందన తీర్మానమును ప్రతిపాదించువారు, సెంకడ్ చేయువారు మాత్రమే ఉపన్యసింతురు.

శ్రీ కె. యల్. నరశింహారావు (ఎల్లంపు—జనరల్) : మోషన్‌కు సవరణలు రేపు ఇస్తే ఏమండీ ? ఈ రోజు 5 గంటలలోపు అంటే మేము అవి ఇవ్వటానికి ప్రత్యేకంగా ఇక్కడకు రావాలి.

మిస్టర్ స్పీకర్ : అయితే రేపు మధ్యాహ్నం 1 గంటలోపుగా ఇవ్వండి. దానికి నాకు అభ్యంతరం లేదు.

BUSINESS OF THE HOUSE

శ్రీ జి. ఎల్లమందారెడ్డి (కనిగిరి) : మంత్రివర్గం నుండి ఎ. సి. సుబ్బారెడ్డిగారు రాజీనామా ఇచ్చారుకదా. వారు ఒక స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. ఎప్పుడిస్తారు ?

మిస్టర్ స్పీకర్ : అది వారి ఇష్టం. రూల్స్ ప్రకారం అటువంటి స్టేట్‌మెంట్ ఏదైనా చేయదలచుకొంటే ఒక రోజు ముందు నోటీసు ఇవ్వాలి చీఫ్ మినిష్టర్‌గారికి కూడ ఒక నోటీసు ఇవ్వాలి. ఆ స్టేట్‌మెంట్ ఏమిటో వ్రాసిఇవ్వాలి. లేక పోతే పాయింట్స్ అయినా వ్రాసి ఇవ్వాలి. వారిష్టమై వారు అలాచేస్తే దానికి ముఖ్యమంత్రిగారు జవాబు చెబుతారు. అది మనకు సంబంధించింది కాదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) : దానిమీద చర్చ వున్నదా ?

మిస్టర్ స్పీకర్ : చర్చ అనలులేదు. చీఫ్ మినిష్టరుగారు వారిష్టం వచ్చిన మంత్రులను వేసుకొంటారు. తీసేస్తూవుంటారు. అది వారి వారి ఇష్టం.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి: వారు ఇక్కడే వున్నారు. వారు చెప్పేదానిని వినటానికి హౌస్‌కు హక్కువున్నది.

మిస్టర్ స్పీకర్ : వారు ఏదైనా స్టేట్‌మెంట్‌చేస్తే వినటానికి హక్కు వున్నది. కాని అడిగే హక్కు మీకూలేదు, నాకూ లేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : స్టేట్‌మెంట్ నెలరోజులలోపు ఇవ్వాలా? నాలురోజులలోపు ఇవ్వాలా? లేక రాజీనామా ఇచ్చిన తరువాత ఎసెంబ్లీ మొట్టమొదటి సమావేశంలో మొదటిరోజు ఇవ్వాలా ? అనే విషయంలో క్లారిఫికేషన్ కావాలి.

మిస్టర్ స్పీకర్ అది ఇప్పుడు నేను చెప్పను. వారు స్టేట్‌మెంట్ చేస్తానని నాతో చెబితే అప్పుడు ప్రైమ్ బార్ అంటునదా ; లేదా అనే విషయం నేను నిర్ణయించి పిదప మీకు చెబుతాను.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) : మన రూల్స్‌లో ప్రైమ బార్ గురించి ఏమైనా వున్నదా ?

మిస్టర్ స్పీకర్ : అది ఇప్పుడు రాదు వారు స్టేట్‌మెంట్ చేయకపోతే ప్రైమ్‌బార్ అనేది రాదు.

ANNOUNCEMENTS

re: Resignation of Sri Mehdi Nawaz Jung.

Mr. Speaker: I have to announce to the House that Sri Mehdi Nawaz Jung, an elected member of the Andhra Pradesh Legislative Assembly from the Jubilee Hills (General) Constituency has resigned his seat in the Andhra Pradesh Legislative Assembly with effect from 27th April, 1960.

శ్రీ మెహదీనవాజ్‌జంగ్ గుజరాత్ గవర్నర్‌గా వెళ్ళినారు కనుక వారిస్థానం ఏప్రిల్ 27వ తేదీ నుండి ఖాళీ అయినదని తమకు తెలియజేస్తున్నాను.

re: Nominations to the Business Advisory Committee.

Mr. Speaker: Under Rule 37 of the Andhra Pradesh Legislative Assembly Rules, I nominate the following nine members to the Business Advisory Committee:

1. Hon. Speaker ... *Chairman.*

Members:

2. The Leader of the House.
3. The Chief Whip of the Government Party.
4. The Leader of the Opposition (Communist Party).
5. The Leader of the Swathantra Group.
6. Sri S.K.V. Krishnavatharam (Praja group).

మిస్టర్ స్పీకర్: అది ఇప్పుడు చేసా చెప్పను వారు [illegible] చేస్తానని నాతో చెబితే అప్పుడు టైము దొరక్ అయినా? లేదా? అని [illegible] నిర్ణయించి పిదప మీకు చెబుతాను.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట). మన హౌస్‌లో టైము [illegible] ఏమైనా వున్నదా?

మిస్టర్ స్పీకర్. అది ఇప్పుడు రాదు వారు స్టేట్‌మెంట్ [illegible] టైమటాం అనేది రాదు

ANNOUNCEMENTS

re: Resignation of Sri Mehdi Nawaz Jung.

Mr. Speaker: I have to announce to the House that Sri Mehdi Nawaz Jung, an elected member of the Andhra Pradesh Legislative Assembly from the Jubilee Hills (General) Constituency has resigned his seat in the Andhra Pradesh Legislative Assembly with effect from 27th April, 1960.

శ్రీ మెహదీనవాజ్ జంగ్ గుజరాత్ గవర్నరుగా వెళ్ళినారు కనుక వారి స్థానం ఏప్రిల్ 27వ తేదీ నుండి ఖాళీ అయినదని తమకు తెలియజేస్తున్నాను

re: Nominations to the Business Advisory Committee.

Mr. Speaker: Under Rule 37 of the Andhra Pradesh Legislative Assembly Rules. I nominate the following nine members to the Business Advisory Committee:

1. Hon. Speaker ... *Chairman.*

Members:

2. The Leader of the House.
3. The Chief Whip of the Government Party.
4. The Leader of the Opposition (Communist Party).
5. The Leader of the Swathantra Group.
6. Sri S.K.V. Krishnavatharam (Praja group).

7. Smt. C. Ammanna Raja.

8. Sri R.B. Ramakrishna Raju.

9. Sri Mir Ahmed Ali Khan.

The Deputy Speaker will preside in my absence.

re: Nominations to the Panel of Chairmen.

Mr. Speaker: I nominate the following to serve as the panel of Chairmen for this Session:

1. Sri P. Narasinga Rao
2. Smt. T. Lakshmikanthamma
3. Sri P. Rajagopala Naidu
4. Sri Puchala Satyanarayana

re. Nominations to the Petitions Committee.

Mr. Speaker: I nominate the following ~~to serve~~ on the Petitions Committee:

1. The Deputy Speaker (*Chairman*)
2. Sri N.C. Seshadri
3. Sri J.B. Muthyala Rao
4. Sri B. Sankariah
5. Sri D. Kondiah Chowdary

re: Nominations to the Committee on Government Assurances.

Mr. Speaker: I nominate the following to serve on the Committee on Government Assurances:

1. Sri P.V. Narasimha Rao (*Chairman*)
2. Sri K. Vijaya Bhaskara Reddi
3. Sri T.V. Raghavulu
4. Sri T. Jalayya

5. Sri Peta Bapiah
6. Sri M. Nagi Reddi
7. Sri B.V. Siviah.

PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

Notification containing an Ad hoc Regulation in accordance with clause (5) of Article 320 of the Constitution

The Chief Minister: (Sri D. Sanjivayya) I beg to lay on the Table a copy of the Notification issued with G.O. Ms. No. 520, General Administration (Services-A) dated 14th April, 1960 containing an Ad hoc Regulation in accordance with clause (5) of Article 320 of the Constitution.

Amendment to the Madras Public Service Commission Regulations, 1950.

Sri D. Sanjivayya: I beg to lay on the Table a Copy, of the Notification issued with G.O. Ms. No. 618, General Administration (Services-A) dated 3rd May, 1960 making an amendment to the Madras Public Service Commission Regulations, 1950 as adapted in Andhra Pradesh in accordance with clause (5) of Article 320 of the Constitution.

Mr. Speaker: Papers laid on the Table.

Finance Accounts of the Government of Andhra Pradesh for 1957–58 and the Audit Report, 1958.

The Minister for Finance & Law (Sri K. Brahmananda Reddy) I beg to lay on the Table a copy of the Finance Accounts of the Government of Andhra Pradesh for 1957-58 and the Audit Report 1958 under Article 151(2) of the Constitution.

Mr. Speaker: Papers laid on the Table.

The Hyderabad Gram Panchayats (Andhra Pradesh Amendment) Ordinance, 1960.

The Minister for Planning (Sri P Ranga Reddy). I beg to lay on the Table a copy of the Hyderabad Gram Panchayats (Andhra Pradesh Amendment) Ordinance, 1960 published as Notification No. 16 at pages 135-137 in Part IV-B Extraordinary issue of Andhra Pradesh Gazette dated 27-4-1960 under the provisions of Article 213 (2) of the Constitution.

Mr. Speaker: Papers laid on the Table.

PRESENTATION OF THE JOINT SELECT COMMITTEE REPORT ON THE ANDHRA PRADESH CEILING ON AGRICULTURAL HOLDINGS BILL, 1958

The Deputy Chief Minister (Sri K. V. Ranga Reddy):

"I beg to present the Report of the Joint Select Committee on the Andhra Pradesh Ceiling on Agricultural Holdings Bill, 1958."

Mr. Speaker: Report presented.

PRESENTATION OF THE SELECT COMMITTEE REPORT ON THE ANDHRA PRADESH NON-AGRICULTURAL LANDS ASSESSMENT BILL, 1959

Sri K. V. Ranga Reddy: "I beg to present the Report of the Select Committee on the Andhra Pradesh Non-Agricultural Lands Assessment Bill, 1959."

Mr Speaker: Report presented.

PRESENTATION OF THE REPORT OF THE ANDHRA PRADESH REGIONAL COMMITTEE.

Sri K Achuta Reddy. *(Chairman, Andhra Pradesh Regional Committee)*

"Under Rule 164-K of the Andhra Pradesh Legislative Assembly Rules, I beg to present the Report of the Andhra Pradesh Regional Committee on the Hyderabad Gram Panchayats(Andhra Pradesh Amendment) Bill,1960."

Mr. Speaker: Report presented.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి): అధ్యక్షా, మహాశయా, కొత్తగా ... ప్రెస్ కమిషన్ వాళ్ళు రెకమెండేషన్స్ చేసిన వాటిని కొన్ని మాకు అందజేస్తామని చెప్పారు. ఇవాళ మాకు పత్రికలకు సంబంధించిన ఎమెండ్‌మెంట్స్ ఇచ్చారు. వాటిని సమగ్రంగా అర్థం చేసుకోవాలంటే అవి కావాలి. ఆ విషయాన్ని తమరు కూడా అంగీకరించారు. కాని అవి రాలేదు. ఇప్పుడవి ఏ స్టేజ్‌లో వున్నాయో చెప్తారా?

మిస్టర్ స్పీకర్: నాకు తరువాత జ్ఞాపకం చేయండి. నేను కనుక్కొని చెబుతాను.

ఇప్పుడు శ్రీ ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాదుగారు గవర్నరుగారి ఉపన్యాసమునకు అభినందన తీర్మానమును ప్రతిపాదిస్తారు. దానిని శ్రీ రామమూర్తిగారు బలపరుస్తారు. ఈ రోజు వీరిద్దరు మాత్రమే ప్రసంగిస్తారు. వారి ఉపన్యాసాలు అయిన తరువాత సమావేశాన్ని రేపటికి వాయిదా వేస్తాను.

MOTION ON ADDRESS BY THE GOVERNOR:

Sri Mullapudi Harischandra Prasad (Tanuku): I beg to move

"That an Address be presented to the Governor as follows –

"That the Members of the Andhra Pradesh Legislative Assembly assembled in this Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to both the Houses of the Legislature assembled together on the 22nd June, 1960."

Mr. Speaker: Motion moved.

శ్రీ ఎమ్. హరిశ్చంద్రప్రసాద్: అధ్యక్షా, శ్రీ గవర్నరుగారి ప్రసంగముపైన నేను ఈ తీర్మానమును ప్రతిపాదిస్తూ, కొన్ని ముఖ్యమైన విషయములను మీ ద్వారా తెలియజేస్తున్నాను. వారి ప్రసంగములో శాంతి భద్రతలను గురించి మాట్లాడుతూ ప్రజలకు, పోలీసుశాఖవారికి మధ్య చాలా అన్యోన్యత జరుగుతున్నదని చెప్పారు. ఇది చాలా సంతోషించదగిన విషయము. శాంతి భద్రతలను కాపాడటానికి యిదివరకటికంటే ఇంకా మెరుగు పరచటానికి ప్రయత్నములు జరుగుతున్నవని కూడ చెప్పారు. అందులో ముఖ్యంగా prohibition శాఖను, పోలీసు శాఖ నుంచి విభజించటానికి రాబోయే 15వ ఆగస్టు తేదీనుంచి ఏర్పాట్లు జరుగుతున్నవని,

అన్నారు. దానివల్ల రాష్ట్రములో శాంతి భద్రతలను మరింత క్షిప్రంలో కాపాడటానికి అవకాశం ఏర్పడగలదని నిస్సందేహముగ చెప్పవచ్చు. ఈ విధముగా చేయడంవల్ల ప్రజలకు కూడ మరింత రక్షణ ఏర్పడుతుందని నేను ఆశిస్తున్నాను.

పరిపాలన సంస్కరణల విషయములో మన ఇండియా దేశం మొత్తము మీద మన రాష్ట్రమే ప్రాంతీయభాష అయిన తెలుగు భాషను పరిపాలనా సంబంధాంగములో ప్రవేశపెట్టి అమలుజరపడములో ముందడుగు వేసిందని, అందును గురించి కొన్ని జిల్లాలలో తాలూకా లెవెలులో ప్రవేశపెట్టటానికి ఉత్తరువులు ఇచ్చినట్లుగా గవర్నరుగారు చెప్పారు. అలాంటి నిర్ణయం ముందుగా మన రాష్ట్రమునకు వచ్చినందుకు చాలా సంతోషించవలసిన విషయము. అయితే ఈ తెలుగు భాషను పరిపాలనలో ఉపయోగించటానికి కొన్ని ఇంగ్లీషు మాటల విషయములో కొన్ని ఇబ్బందులు జరుగుచున్నవని, అందువల్ల అది పూర్తిగా successful గా లేదని అన్నారు. నా అభిప్రాయంలో అలాంటి ఇబ్బందులు వచ్చినప్పుడు ఆయా మాటలకు ఇంగ్లీషు భాషనే వాడవచ్చు. ఇబ్బందులు తొలగించుకోవచ్చును. ఆ విధముగ చేసినట్లయితే పరిపాలన బాగుగ సాగించుకోవచ్చు. తెలుగు పదజాలములు అన్నియు తెలుసుకుని పరిపాలన సాగేటంతవరకు ఆయాచోట్లలో ఇంగ్లీషు మాటలనే వాడవచ్చునని అంటున్నాను. ఇంగ్లీషుమాటలన్నింటికి తెలుగు పదములు లేకుండ పోవడమువల్ల పరిపాలనలో పనులు జరగటానికి ఆలస్యములు కూడ జరుగుతున్నవని మనకందరికీ తెలుసు. మన ప్రభుత్వ పరిపాలనలో red-tapism ప్రబలంగా ఉన్నదని చాలా కాలమునుండి వింటున్నాము. ఈ విషయమునుగురించి మన Chief Secretary గారి అధ్యక్షతన administration లో reforms తేవటానికి ఒక కమిటీని వేశారు. ఆ కమిటీవారు మన పరిపాలన తెలుగుభాష ద్వారా ఏలాంటి red-tapism లేకుండా సాగిపోవటానికి ఎక్కడెక్కడ ఏ ఏ అక్రమపద్ధతులు జరుగుతు ఉన్నవో విచారించి, త్వరలో పరిపాలన అంతయు రాష్ట్రములో సక్రమముగ నిర్వహించబడేటట్లు చేస్తారని ఆశిస్తున్నాను. ప్రజలు ఏదైనా తెలుగు భాషలో అర్జీనిచ్చుచుండే. దానిని గురించి త్వరలో విచారణ జరిపి, పరిష్కారము వెంటనే చేసే ఏర్పాట్లు చేయవలసిందిగా కోరుతున్నాను. ప్రజలు పెట్టుకునే అర్జీలు త్వరలో dispose off అయ్యేటట్లుగా సదుపాయములు కలుగజేయాలని అంటున్నాను. ప్రభుత్వమువారు తగిన శ్రద్ధవహిస్తారని ఆశిస్తున్నాను.

తరువాత, లంచగొండితనమును పోగొట్టటానికి బొంబాయి రాష్ట్రములో ఏ ఏ విధానములను అవలంబిస్తున్నారో అది అంతయు తెలుసుకుని రావడానికి కొంతమంది పోలీసు ఉద్యోగులను పంపియున్నామని గవర్నరుగారి ప్రసంగంవల్ల తెలిసింది. ఇది చాలా మంచి విషయము. నిపుణులైనవారు పూర్తిగా తరిఫీదుపొంది వచ్చి

మన రాష్ట్రములో చూచినట్లయితే ఉద్యోగుల అభిప్రాయము ఇటీవల గౌరవనీయ ఉద్యోగులు ప్రమోషను కొరకేమో M L. A లను పట్టుకోవడము. వారి పై మంత్రులపైనా పోయి influence చేసేవారు అని అనుకుంటున్నది. దీనివల్ల ఉద్యోగులు తమ పని సక్రమముగా చేయలేక, పనులు చేయలేకపోవడము జరుగుతున్నది. ఇందులో M L. A లు మంత్రుల ద్వారా seniority list preparation సమయములో seniors ను overlook చేయించి జూనియర్లను ఎక్కువగా లిస్టులో చేర్పించటానికి ప్రయత్నం చేస్తున్నట్లుగా కూడ తెలిసింది. సభ్యులైనవారు ఇలాంటి అక్రమములను మాన్పుకోవలసినదని కోరుచున్నాను. దీనివల్ల నిజముగా seniors గా ఉన్నవారు, promotions కు రాతగినవారిలో చాలా నిస్పృహ కలుగుతుందని మనవి చేస్తున్నాను కాబట్టి ప్రభుత్వమువారు అలాంటి ప్రయత్నములను విడిచి ముఖ్యముగా ఉద్యోగుల promotions విషయములో న్యాయమైన పద్ధతిని అవలంబించగలరని ఆశిస్తున్నాను.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక 1961 వ సంవత్సరము మార్చి ఆఖరున అంతము కాబోతోంది. ఈ ప్రణాళిక క్రింద జరగవలసిన కార్యక్రమములను కటిని మన రాష్ట్రము ఎంతవరకు సాధించిందో గవర్నరుగారు చెప్పారు. అది చాలా సంతోషించతగ్గ విషయము. తృతీయ పంచవర్ష ప్రణాళిక క్రింద మనము 505 కోట్లరూపాయలు ఖర్చుచేయబోతున్నట్లు, అందుకు తగిన పథకములు పత్రములు తయారుచేస్తున్నట్లు గవర్నరుగారు చెప్పారు. ఇది చాలా సంతోషించదగిన విషయము. ఈ ప్రణాళికా కార్యక్రమ నిర్వహణలో ప్రజలు ప్రభుత్వము ఒకరితో నొకరు సహకరించుకుని ప్రణాళికను జయప్రదము చేసిందనే ఘనత ఇండియా అంతటిలో ముందుగా మన రాష్ట్రమే సంపాదిస్తుందన్న విశ్వాసము నాకు ఉన్నది.

సమాజాభివృద్ధిని గురించి గవర్నరుగారు ప్రసంగించారు. పశుపోషణ, వ్యవసాయము, మంచినీటి బావులు, యువక పరిషత్తులు వగైరా రంగములలో మన రాష్ట్రము ముందడుగు వేసిందని గవర్నరుగారు ప్రసంగించారు. అందుకు మన ప్రభుత్వము తరపున, ప్రజల తరపునకూడ నేను వారిని అభినందించుచున్నాను. పంచాయతీ పరిపాలన సందర్భములో జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులు ఏర్పాటుచేశారు. వారికి చాలా హక్కులు యివ్వబోతున్నామన్నారు. ఈ పరిషత్తుల ఏర్పాటు విషయములోకూడ మన రాష్ట్రమే ముందడుగు వేసిందన్నారు. కాని అవి జరిపేటటువంటి కార్యక్రమ నిర్వహణలో కొన్ని కొన్ని యిబ్బందులు వస్తున్నవని Standing Committee వారు తీర్మానాలు చేయడము, అవి మరల జిల్లా

[illegible] compare [illegible] Electricity rates [illegible] electricity [illegible] industries [illegible] వాటితో [illegible] electricity rates [illegible] ఆ సదుపాయము కలుగజేయవలసినదిగా కోరుతున్నాను.

కుటీర పరిశ్రమల విషయంలో, కొన్నిచోట్ల Industrial Estates ఏర్పాటు చేయడం జరిగింది. ఇంకా కొన్నిచోట్ల Third Five Year Plan లో ఏర్పాటు చేయబోతున్నారు. ఈ industrial estates విషయంలో కొన్నిచోట్ల మంచి ఫలితాలు రావడం లేదని విన్నాను. విశాఖపట్టణములో కూడాను, industrial estates స్థాపించే విషయంలో అక్కడ applications రావడంలేదు. చాలా buildings ఖాళీగానే ఉన్నాయి. ఏ కారణము చేతనైనా ఎవరైనా స్థాపించి నప్పటికి కూడాను, అది మనరాష్ట్ర వాసులు కాకుండా, ఇతర రాష్ట్రములనుంచి వచ్చినవారు ఆ ఏర్పాట్లు చేసుకొంటున్నారు. అయితే వారు చేసుకోకూడదని చెప్పను. కాని మనరాష్ట్ర వాసులను నిరుత్సాహ పరచుటకు కారణాలేమిటో మన ప్రభుత్వము ఆలోచించాలి. ఈ industrial estates స్థాపించడం విషయంలో, electricity మొదలైనటువంటి కావలసిన సదుపాయాలు కలుగజేస్తున్నప్పటికీ, వారికి కావలసి నటువంటి ముడిపదార్థాలు సకాలములో అందచేయక పోవడంవల్లనే ప్రజలు నిరుత్సాహ పడుతున్నారని తెలుస్తున్నది. ఒక పెట్టుబడిదారు ఒక లక్ష రూపాయలో, రెండు లక్షల రూపాయలో పెట్టుబడి పెట్టి స్థాపించినప్పుడు, దానికి నిత్యము తగిన పని గనుక లేకపోయినట్లయితే, ఆ పెట్టుబడి పైన వడ్డీ లెక్కప్రకారం రావలసిన అదీ రూపాయి రాకుండా అతనికి నష్టమే వస్తుంది. కనుక ప్రభుత్వము industrial estates లో ఉండేటటువంటి ప్రతి భాగానికి అవసరమైన ముడిపదార్థాలను సకాల ములో అందించేటటువంటి ప్రయత్నం చేయవలసి యున్నద్. ఇది చాలా ముఖ్య మైన విషయం. Steel మొదలైన material విషయంలో Government of india వారినుంచి allotment రావడంలేదు గనుక ఈవిధంగా కొన్ని ఇబ్బందులు కలుగుతున్నాయని చెప్పారు. ఏమైనప్పటికీ, వీటి విషయంలో కొన్ని లోపాలు ఉన్నాయి. ఆలోపాలను సరిదిద్దవలసి యున్నది. లేకపోయినట్లయితే మనరాష్ట్రములో ఈచిన్న పరిశ్రమలు ముందుకు రావడానికి అవకాశం ఉండదు. కుటీర పరిశ్రమ

ఇలో ప్రజలు ముందుకు రావడానికి సదుపాయాలు కల్పించినట్లయితే, మూడవ ప్రణాళికలో జిల్లాకొక కేంద్రంగా industrial estates వేయవలెననేటువంటి ఆశయం తప్పకుండా జయప్రదం కావడానికి సావకాశము ఉన్నదని మనవి చేస్తున్నాను.

విద్యా విషయంలో, 6 సంవత్సరాలనుంచి 11 సంవత్సరాలవరకు వయస్సుగల పిల్లలందరికీ మూడవ ప్రణాళిక అంతమయ్యే లోపల నిర్బంధ విద్యావిధానం ఏర్పాటు చేయబడుతున్నదని సూచించారు. ఇది చాలా సంతోషకరమైన విషయము. కాని ఈ విద్యా విషయంలో elementary education లోను, secondary education లోను, university education లోను ప్రతిస్థాయిలో కూడా standards తగ్గిపోతున్నాయి. ఈ విషయాన్ని గురించి ఇదివరకు కొన్ని కమిటీలు వేసినారు. ఆ కమిటీలు ఆవిషయం గురించి సూచనలు చేస్తూ గవర్నమెంటుకు రిపోర్టులు పంపించడం కూడా జరిగింది. కాని వాటియొక్క పర్యవసానం వాటిని అమలు చేయడంలో ఏమీ ప్రయోజనం కల్పించడంలేదు. దానికి తగిన శ్రద్ధ ప్రభుత్వంవారు తీసుకోవలెనని మనవి చేస్తున్నాను.

తరువాత technical education అనగా సాంకేతిక విద్యా విషయంలో మనం ఇంజనీరింగు కళాశాలలు polytechnics పెట్టుకుంటున్నాము కాని, వాటికి తగినటువంటి సిబ్బంది lecturers మొదలైనటువంటి వారు దొరకడంలేదు. వాటికొరకు advertise చేసినప్పటికినీ దరఖాస్తులు రావడంలేదు. ఒకవేళ దరఖాస్తులు వచ్చినప్పటికినీ, అనుభవము గలవారు రావడంలేదు. దీనికి కారణం ఇప్పుడు ఉద్యోగముల వ్యామోహం ఎక్కువగా ఉండడమే. చదువుకొని అనుభవం కలిగిన వారు teaching line లోకి రావాలంటే, వారికి వేతనాలు పెంచవలెను. దానికి గాను, All India Council for Technical Education వారు గత సంవత్సరమే కొన్ని scales revise చేసినట్లు మనము పత్రికలలో చూశాము. అవి ప్రభుత్వానికికూడా చేరియుండవచ్చును. ఏమైనప్పటికి కూడాను ఈసాంకేతిక విద్యకు సంబంధించిన కళాశాలలో పాఠాలు చెప్పటానికి అవసరమైన lecturers కు professors కు ఈ teaching line ఆకర్షణీయంగా ఉండవలెనంటే ఇప్పుడు ఉన్నటువంటి వేతనాలలో హెచ్చింపుదల మార్పు చేయవలసి యుంటుంది లేకపోయి నట్లయితే, polytechnic కళాశాలలు పెడుతున్నామని కేవలం సంతోషపడడం వల్ల ప్రయోజనం లేదు. వాటిలో చదువుకొంటున్న పిల్లలు చాలకష్టపడుతున్నారు. అంతేకాకుండా, వాటికి కావలసిన పరికరాలు అన్ని సకాలములో చేరడంలేదు. వాటిని సకాలంలో sanction చేయడంలేదు. work shops మొదలైనవి ఈ సాంకేతిక కళాశాలల్లో establish చేయవలసియుంటుంది. ముఖ్యముగా ఈ machinery

side లో కొన్ని materials మనదేశంలో ఉండకపోవటంవల్లనైనా ఇతరదేశాల నుంచివాటిని దిగుమతిచేసుకోవలసిన అవసరమున్నది. కనుక machinery విషయంలో కూడా తగిన సదుపాయాలు వెంటనే చేసి ఈ పరిశ్రమలకు ఏ లోటూ లేకుండా చేయాలని మనవిచేస్తున్నాను. ఇప్పుడు ఉన్నటువంటి ఇంజనీరింగు కాలేజీలు, poly-technics కేవలం supervisory staff ను తయారుచేస్తున్నవేగాని సాంకేతిక నిపుణులను, అనగా skilled workers ను తయారు చేయుటంలేదు. అటువంటి వారిని తయారు చేయుటకు industrial training institutions అనేవి ముఖ్యంగా అవసరం. supervisory staff ను తయారు చేయుటం ఎంత ముఖ్యమో, అంతకంటె కూడా పనివారు అనగా, turners, fitters, welders, carpenters, blacksmiths ఇటువంటివారందరిని తయారుచేయుటం చాల ముఖ్యము. చాల చోట్ల B. E. లు diploma holders దొరకుతున్నారేగాని అనుభవంగల పనివారు దొరకడం లేదు. దానివల్ల చాల ఇబ్బందులు కలుగుతున్నాయి. కనుక అవసరం. ప్రతి poly-technic ఏర్పాటుచేసినచోట, ప్రతి Engineering College ఉన్నచోటనైనా industrial training centre ను ఒక దానిని స్థాపించవలసి వుంటుంది. ఏ పరిస్థితులలోనైనా అది సాధ్యం కాకపోయినప్పుడు, పరిశ్రమలు ఉన్నచోటనైనా industrial training centre ను స్థాపించినట్లయితే, అక్కడవారు శిక్షణపొందడానికి అవకాశం ఉంటుంది. కనుక అవి కూడా దృష్టిలో పెట్టుకొని అటువంటి ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

ఇక, వైద్యము, ఆరోగ్యము విషయంలో కుష్ఠురోగుల గురించి, ఏవో కొన్ని కేంద్రాలను ఏర్పాటుచేస్తున్నామని చెప్పారు. ఇపుడు మనంచూస్తూనే ఉన్నాము గ్రామాలలో చాలామంది కుష్ఠురోగులు దక్షిణ దేశంనుంచి మనదేశంలోకి వచ్చి యాచన చేయడం అనేది. వారిని చూడడానికి చాల బాధకలుగుతుంది. కనుక ఈ వ్యాధులు ఉండేవారిని ఇతర రాష్ట్రాలనుంచి రాకుండానైనా చెయ్యాలి. లేక అటువంటివారికి ఒక చోట ఆశ్రయం ఏర్పాటుచేసి, వారికి అవసరమైనటువంటి వైద్య సహాయం కలుగజేసి వారు వీధులలో తిరుగకుండా తగిన సదుపాయాలు చెయ్యడం ఎంతైనా అవసరం ఉన్నది. అలాగే మలేరియా స్కీమ్సు అని చేస్తున్నారు. కాని అనేకచోట్ల, ప్రత్యేకంగా మా డెల్టాప్రాంతములో ఈ దోమ సంబంధించి ఫైలేరియల్ కంప్లైయింట్సు చాలా తీవ్రంగా ఉన్నాయి. వానికి తగిన కేంద్రాలను ఏర్పాటుచేసినా, ఏమిచేసినప్పటికినీ, దానికి మూలము దోమ. కనుక దోమను నశింపజేయడానికి కృషి చేయవలసియున్నది. ఇదివరకు మలేరియాకు సంబంధించి, United Nations వారు ఏవేవో schemes వేసి, కొన్ని forest areas లోను, మన్యప్రాంతాలలోను వాటివల్ల ప్రయోజనాలు కలుగజేసినారు. అదే విధంగా

మనంకూడా ఒక scheme వేసుకొని మన దేశం మొత్తం మీద దోమలు లేకుండా నశింపజేయడానికి తగినచర్యలు తీసుకోవడం అవసరం. ఈ విషయంలో మన ఇండియన్ ప్రభుత్వము ఇతర దేశాల సహాయంకూడా పొందడం కూడా చాల అవసరం. ఈ దోమ రోగంవల్ల గ్రామాలలో ప్రజలుపడే బాధ ఇంతా అంతా కాదు. కనుక ఈ విషయంలో కూడా తగిన శ్రద్ధ చర్య తీసుకోవలెనని తమ ద్వారా మనవి చేస్తున్నాను. పిల్లల వ్యాధులకు సంబంధించి పెడియాట్రిక్ సెక్షన్ ఒకటి విశాఖ పట్టణంలోను, ఒకటి హైదరాబాదు ప్రాంతంలోను నెలకొల్పబడుతున్నట్లు చెప్పారు. అది చాల సంతోషమైన విషయము. ఇది కేవలం 1, 2 ప్రాంతాలలో పెట్టడంవలన ఎక్కువ ప్రయోజనం ఉండదు. ఎందుచేతనంటే, పల్లె ప్రాంతాల నుంచి హైదరాబాదుకుగాని, విశాఖపట్టణంనకుగాని రావాలంటే చాల కష్టంగా ఉంటుంది. ఇప్పుడు సామాన్యంగా ఆస్పత్రులలో చాల ఇబ్బందులు పడుతూ ఉంటారు. సామాన్యమైన మానవునికి అసలు ఆస్పత్రులు అంటే ఏమిటో, అందులో దేనికి ఏ భాగానికి వెళ్లాలో తెలియడంకూడా కష్టంగా ఉన్నదికనుక ఈ రెండు ప్రాంతాలలో వాటిని ఏర్పాటుచేయడం సంతోషకరమైన విషయమే అయినప్పటికి, ఇదే మాదిరిగా జిల్లా కేంద్రాలలో ప్రతిచోట పిల్లలకు సంబంధించి పెడియాట్రిక్స్‌లో తర్ఫీదు పొందినటువంటి specialists ను ఏర్పాటు చేసినట్లయితే ప్రజలకు ఇంకా ఎక్కువ అందుబాటులో ఉంటుంది. దీనికి ఎక్కువ పెట్టుబడి పెట్టవలసిన అవసరం కూడా లేదు. కనుక ఆ విధంగా ఏర్పాటుచేయవలసిందని తమద్వారా మనవిచేస్తున్నాను.

వరద నివారణ గురించి ఇప్పుడు మూడుకోట్ల రూపాయలు మేము అప్పు అడిగామని చెప్పారు. ఇది రెండేళ్లక్రితమే జరిగినటువంటి విషయము. ఈ నాటికి ఆ విషయం గురించి ప్రసంగించుకొంటూనే ఉన్నాము. అయితే 77లక్షలు మాత్రమే మాకు అప్పు మంజూరు చేస్తున్నారని వారు మనవి చేశారు. ఆ విషయంలో కూడ చాలా శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉన్నది. ఎందువల్లనంటే, ఎంతో కాలంనుంచి కష్టపడి నాట్లువేసుకొని, దాదాపు పంట వాళ్ల చేతికి అందుతుందా అని ఆశించేటటువంటి సమయంలో, ఈ వరదలబాధవల్ల ఆ పంట అంతా నాశనమైపోయి ఆ ప్రజలంతా నిరుత్సాహపడుతున్నారు. రైతాంగం మాత్రమే నిరుత్సాహ పడడంకాదు. వారు ఉత్పత్తి చేస్తే దానిని అనుభవించేది ప్రజలే గనుక అది దేశానికే అనర్థకంగా ఉంది. ప్రతి సంవత్సరం ఈ వరదలవల్ల బాధపడడం చాల కష్టంగా ఉన్నది. కనుక ఈ విషయంలో అవసరమైతే కేంద్రప్రభుత్వం వారి సహాయంతీసుకొనో, లేక మనకు ఉన్నటువంటి బడ్జెటులోనో, కొన్నిచోట్ల తగ్గించుకొని, దీనికి సరిజేసుకొనడమో చేసి ఈ వరదనివారణ విషయంలో తగిన శ్రద్ధ తీసుకోవలెనని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముఖ్యంగా మా డెల్టా ప్రాంతములో మురుగునీటి పథకాలు లేకపోవడంవల్ల, పంటలకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. ఇప్పుడు ఎలాగో

ఒక circle ఏర్పాటు చేశారు. ఆ కింద divisions, sub-divisions ఉంటాయి కనుక ఈ ఏర్పాట్లు ఉన్నప్పుడే ఆ ప్రాంతాంలో పరుగుసీటి పనులు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. కనుక బడ్జెటులో దానికి కొంత డబ్బు కేటాయించవలసినదిగా తమ ద్వారా సూచిస్తున్నాను.

విద్యుచ్ఛక్తి విషయంలో ఈ సంవత్సరం ఆంధ్రప్రాంతములో దాదాపు 494 గ్రామాలు, తెలంగాణాలో 145 గ్రామాలు విద్యుదీకరించబడినాయని చెప్పారు. మొత్తంగా ఇన్ని చేశామని కూడా చెప్పారు అయితే విద్యుచ్ఛక్తి కేవలం గ్రామాలకు సరఫరా చెయ్యడమే కాకుండా వ్యవసాయానికి కూడా సరఫరా చెయ్యవలసిన అవసరం ఉన్నది. వీధులలో దీపాలు పెట్టడం, ఇండ్లలో faus పెట్టడం మాత్రమే కాకుండా వ్యవసాయానికి కూడా విద్యుచ్ఛక్తి సరఫరా చేసినట్లయితే, మెట్టప్రాంతాలలోను, వెనుకబడిన ప్రాంతాలలోను నూతులనుంచి, filter points నుంచి నీరు తోడుకొని ఇంకా పంటలను అధికం చెయ్యడానికి అవకాశం ఉంటుంది. కనుక ఈ విషయాన్ని కూడా ప్రభుత్వపు దృష్టికి తీసుకొని వస్తున్నాను

వ్యవసాయము, ఆహారోత్పత్తి విషయములో రైతులకు ముఖ్యంగా రెండు ఇబ్బందులు ఉన్నవి 1) మరుగుపారుదల పథకము, 2) ఎరువులసప్లయి. ఈ ఎరువులపంపకం విషయంలో రైతాంగం చాల ఇబ్బందులు పడుతున్నారు ఎరువులు సకాలములో దొరుకుటలేదు. దొరికినా, చాల ధరకు కొంటున్నారు. అమ్మోనియం బస్తా కంట్రోలు ధర రు. 3/-లు ఉంటే, బ్లాకమార్కెట్ రేటు రు 50, 60 దా॥ కొంటున్నారు. అంత డబ్బుపెట్టినా, అవి సకాలములో దొరుకుటలేదు. ఇతర రాష్ట్రములనుంచి చాల సరుకు వస్తోంది. దానిని కొనుక్కొంటున్నాము. అది రాకుండ అరికట్టితే యింకా ఇబ్బంది అయిఉండేది. ముఖ్యంగా ఇండియా ప్రభుత్వమును మనం ఒకటి కోరవలసియున్నది. ఎరువులకు ఇంత ఇబ్బంది పడుతున్న రాష్ట్రములో తగినంత allotment లేకపోవడం, తక్కువ అవసరం ఉన్నచోట ఎక్కువ allot చెయ్యడం జరుగుతుంది: అందువల్లనే అక్కడ నిలవఉన్న సరుకు మనము బ్లాకుమార్కెట్‌లో కొనుక్కొని తెచ్చుకొంటున్నాము ఈ లోపం సవరించడానికి ప్రభుత్వము ఇంతవరకూ ఎందుకు ఆలోచించుటలేదో నాకు తెలియుటలేదు. సరుకు సర్‌ప్లస్‌గా ఉన్న ఇంత స్టేట్సులోనుంచి ఇక్కడికి బ్లాక్ మార్కెట్ వస్తున్నది కనుక అసలు పంపకం విధానంలో ఏదో లోపం ఉన్నదని గ్రహించాలి. అందువల్ల ఇండియా ప్రభుత్వంతో సంప్రదించి అవసరం ఎక్కువ ఉన్న మన లాంటి రాష్ట్రానికి తగినంత కేటాయించేటట్లు చేసి ఈ కొరతను తీర్చుటకు ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. కేవలం జనాభా ప్రాతిపదికమీద ఎరువుల పంపకం జరిగితే లాభంలేదు. ఆయా ప్రాంతాల అవసరాలు ముఖ్యం. అవసరాలు

అంటే, మాగాణీ ప్రాంతాలలోను, చెరకు పండించే ప్రాంతంలోను, తోటల ప్రాంతంలోను ఎరువులయొక్క అవసరం ఎక్కువగా ఉంటుంది. మెట్ట ప్రాంతంలో ఎక్కువ కేటాయించిన, అది అక్కడి మొదటిపంటకు మాత్రమే ఉపయోగపడుతుంది. మెట్టప్రాంతంలో రెండవ పంటకు ఎరువుల అవసరం కనపడదు. మెట్ట ప్రాంతంలో నీటికి వర్షాధారమే గనుక, రెండవపంట కాలములో అక్కడ వర్షములేక నీటి సదుపాయం ఉండదు అందువల్ల ఎరువులు ఆ కాలములో అక్కర లేదు. మెట్ట ప్రాంతాలలో కూడ జనాభా ప్రాతిపదిక మీద రెండు పంటలకు ఎరువులు కేటాయిస్తే అక్కడ అవసరములేని సరుకు బ్లాక్‌మార్కెట్‌లో ఇక్కడికి రావడం, విపరీతంగా ఎక్కువ ధరలుపెట్టి కొనడం జరుగుతోంది. అలాంటి లోపాలు లేకుండ ఇండియా ప్రభుత్వముతో తగిన సంప్రదింపులు జరిపి, కేటాయింపు పద్ధతి సరిచేస్తే కొంత సదుపాయం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఇప్పుడు ఫోర్డ్ ఫౌండేషన్ వారిచేత ఒక పథకల ప్రకారం పశ్చిమ గోదావరిజిల్లాలో ఎరువులు సప్లయిచేయడానికి ఏర్పాట్లు చేసినట్లు విన్నాము; చాల సంతోషమైన విషయం. ధాన్యం పండించే విషయంలో ఇదివరకే పశ్చిమగోదావరిజిల్లా అగ్రస్థానం అలంకరించి ఉన్నది. ఈ పథకం సమగ్రంగా అమలు జరుపుటకు ప్రభుత్వ యంత్రాంగం సరిగా పనిచేసి సకాలములో ఎరువులను రైతులకు అందించడంవల్ల, ఆ పథకం జయప్రదం అవుతుందని ఋజువుపరచడానికి మా జిల్లా వాసులు చాల ఉత్సాహపడుతున్నారు. ఒక జిల్లాలో జయప్రదమైతే, ఇతర జిల్లాలకు కూడ ఆ పథకాన్ని వ్యాప్తి చేయవచ్చును. ముఖ్యంగా ప్రభుత్వ యంత్రాంగం రైతులతో సహాకరించి సకాలంలో ఎరువుల పంపకం చేయాలి. ఆ పథకములో చెప్పిన ప్రకారం చిన్న చిన్న రైతులకు, కౌలుకుచేసే రైతులకు ఎరువులు సరఫరా చేస్తామని చెబుతున్నారు; ఆ సరఫరా సకాలంలో చేస్తే అది తప్పకుండా జయప్రదం అవుతుందని మనవిచేస్తున్నాను.

మద్యపాన నిషేధం అమలుకు పోలీసు శాఖలో కొన్ని మార్పులుచేసి, ఈ పనికి కొంత సిబ్బందిని మద్యపాన నిషేధశాఖగా వేరుచేస్తున్నట్లు, అది అగష్టు 15 నుంచి అమలులోకి వస్తుందని విన్నాము. పోలీసు శాఖను విడదీయుటవల్ల ఉండే సిబ్బంది సుమారు నూటికి 50 వంతులు మాత్రమే ప్రొహిబిషన్ శాఖక్రింద ఉంటారని అన్నారు. అయితే ఇదివరకు నూటికి నూరుపాళ్లు పోలీసు శాఖవారు ప్రొహిబిషన్ అమలు జరపడానికి available గా ఉన్నప్పుడు ఈ ప్రొహిబిషన్ సరిగా అమలు జరగనప్పుడు ఇప్పుడు పోలీసుశాఖనువిడదీసి నూటికి 50 వంతులుమాత్రమే ప్రొహిబిషన్ శాఖకు వేస్తే ఇది ఎలా జయప్రదం అవుతుందో నాకు తెలియుటలేదు. తగు కట్టుదిట్టాలతో ఆ పని చేయాలంటే కేవలం సిబ్బందిని విడదీసి ఒక శాఖగా

పెట్టినంత మాత్రాన సాధ్యంకాదు. ఈ సిబ్బంది కేవలం జీతాలు పుచ్చుకొనటానికేగాని ఆ స్కీమును అమలు పరచలేదని నా వ్యక్తిగత అభిప్రాయాన్ని వెల్లడి చేస్తున్నాను. ఇప్పుడు జిల్లా పరిషత్తులు, పంచాయితీ సమితులు, పంచాయితీలు ఏర్పాటుచేసినారు గనుక ఈ సిబ్బందిని వారికి అప్పజెప్పి, వారికే ఆ అధికారాలు ఇస్తే బాగుంటుంది. ఏ గ్రామంలో ఎక్కడ సారాయి కాస్తున్నారో ఆ గ్రామంలో వారికి తెలియకపోదు, కనుక ఈ పథకం అమలు జరగాలంటే తప్పకుండా పంచాయితీలకు సమితులకు, పరిషత్తులకు, అధికారాలిచ్చి, యీ సిబ్బందిని వారికియిస్తే, కొంతవరకు తప్ప కుండ విజయం సాధించడానికి అవకాశం కలుగుతుందని నా అభిప్రాయాన్ని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

గవర్నరుగారికి ఈ అభినందన తీర్మానం ప్రతిపాదన చేశాను. ఈవిషయంలో సభవారందరూ నాతో ఏకీభవించి, ఈ సభయొక్క ఏకాభిప్రాయాన్ని గవర్నరుగారికి అందజేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ బి. శ్రీరామమూర్తి (విజయనగరం) : అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగానికి అభినందన తెలిపే తీర్మానాన్ని బలపరుస్తూ కొన్ని విషయాలు మనవి చేస్తాను. దేశ భాషలో పరిపాలన నిర్వహించాలని చెప్పినది గవర్నరుగారి ఉపన్యాసంలో ప్రధానంగా ఉన్న అంశం. ఇంతకు ముందు మాట్లాడిన గౌ సభ్యులు హరిశ్చంద్రప్రసాద్‌గారు తెలియపరచినది చాలప్రశంసా పాత్రమైన విషయం. ఇది అమలు జరిగి దేశం మొత్తంలో సర్వవ్యాప్తం అయితే ఆంధ్ర ప్రదేశ్ భారతదేశం మొత్తంమీదనే ప్రధానమైన స్థానాన్ని ప్రముఖస్థానాన్ని స్వీకరించినట్లు భావించ డానికి అవకాశం ఉంటుంది. నిజానికి ఇది అమలుచేయటంలో కొన్ని ఇబ్బందులు, లోట్లు, ఆటంకాలు ఉన్నవని చెప్పడంకూడ నిజమే. కాని ఇది అమలుచేయుటలో దీక్ష, పట్టుదల చూపిస్తే, ఉన్న ఆటంకాలను తప్పించుకొని ముందుకు పోవడానికి అవకాశం ఉంది. ఈ సందర్భంలో ముందుగా కనీసం ప్రభుత్వ కార్యాలయాల ముందు ఉన్న బోర్డు అయినా తెలుగులో ఉండవలసిన అవసరం ఏర్పడుతుంది. ఇంతేకాదు. పూర్వం – ఒకప్పుడు ప్రత్యేకంగా ఒక కమిటీని ఏర్పాటుచేసుకొని తెలుగు టైపురైటర్ కీబోర్డు finalise చేయడం జరిగింది. కాబట్టి దానిలోముందు నాలుగయిదు వందలతో ప్రారంభించి టైపురైటర్సు కావాలనికోరి, కంపెనీస్‌కు ఆర్డరుయిచ్చి తెప్పించినట్లయితే కార్యకలాపాలు తెలుగులో ప్రారంభంచేయడానికి అవకాశం ఉంటుందని నేను మనవి చేస్తున్నాను.

పరిపాలనలో తెలుగుభాష ప్రాధాన్యం వహిస్తోందని మనందరం ఆశిస్తున్నప్పుడు కాలేజీలో, హైస్కూల్సులో కూడ తెలుగు బోధనాభాషగా, ఉండాలనేదికూడ మనం

ఆలోచించవలసిన అవసరం ఉన్నది. చాలాకాలం నుంచి ఈ విషయంలో చాల మంది చెబుతూనే ఉన్నారు. ఇది అందరినీ ఆకర్షిస్తున్న విషయం. దీనిపై ప్రభుత్వం స్థిరనిర్ణయం తీసికొనుట అవసరం. ఈమధ్య ఆరోగ్యశాఖామాత్యులు ప్రకటనచేస్తు చెప్పారు. మెడికల్ కాలేజీలకు సంబంధించి 10, 15, సంవత్సరముల అనంతర మైనా తెలుగు భాషలో పాఠాలు బోధించుటకు అవకాశం కల్పించాలని దానికోసం కృషిచేయాలని, ఇంగ్లీషు భాషలోని పదాలు తీసుకొని తెలుగులో వాటి అవసరం తప్పనిసరి అయినప్పుడు వాడుక చేస్తే బాగుంటుందని వారు ప్రకటనచేసిన సంగతి ఉన్నది. అదేపద్ధతిలో కాలేజీలలో, హైస్కూల్సులో మాతృభాషను బోధనాభాషగా చేస్తే బాగుంటుందని, అదికూడ మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తుందని మనవి చేస్తున్నాను.

Administrative Reforms Committee ని వేశారు. సోషలిస్టు సమాజ లక్ష్యాన్ని మనం స్వీకరించాము. దేశకాల పరిస్థితుల ననుసరించి ప్రజాభీష్టా నికి అనుగుణ్యంగా ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్మాణం చేయాలి. ప్రభుత్వ ఉద్యో గుల దృక్పధంలో మార్పులు తేవాలి. ప్రస్తుతంఉన్న red-tapism పోవాలి. పరిపాలనలోని అనేక రకాలైన అరిష్టాలుపోగొట్టడానికి ప్రయత్నం, కృషి, జరగాలి. ఇందుకు ప్రత్యేకించి ఒక కమిటీని వేయడం హర్షించదగినది, ప్రశంసా పాత్ర మైనది. దీనికి హెచ్చుమంది సభ్యులు సలహాలుయిచ్చి పరిపాలన ఆదర్శప్రాయంగా ఉండేటట్లు చేయటానికి కృషిచేయాలి. తాలూకా లెవెల్‌లో, జిల్లాలెవెల్‌లో, అనేకం ప్రభుత్వ ఆఫీసులు ఉన్నవి. అక్కడికి ప్రజలుపోయినప్పుడు వారిని అధికారులు receive చేసే పద్ధతి చాల విచారకరంగా ఉన్నది. అటువంటి పరిస్థితిపోయి, వచ్చిన వారు చెప్పుకొనే విషయాలు వినేదానికి, వారి అవసరాలు తెలుసుకొనేదానికి అవ కాశం కల్పించి, ఒకపబ్లిక్ రిలేషన్సు ఆఫీసరును ప్రత్యేకించి ప్రతి ప్రాంతంలోను ఏర్పాటుచేస్తే, ఒక క్రొత్తమార్గం అవలంబించడానికి యిదితార్కాణంగా ఉంటుందని మనవి చేస్తున్నాను.

మరొక ముఖ్యమైన విషయము ఉన్నది. అది చాల ప్రధానమైన విషయము. దేశంలో అవినీతి ఉన్నది. లంచగొండితనం ఉన్నది. అది పోవాలని మనమంద రము కోరుతున్నాము. కాని అది దేశంలో స్థిరంగా స్థిరపడిపోయిన పరిస్థితి ఉన్నది. అది పోవాలని కోరుతున్న మనం. అది పోయేదానికి మార్గం అనుసరించాలి. అందుకు ప్రత్యేకంగా ఒక కమిటీ ఏర్పాటుచేసి, ఆ కమిటీ సూచనలను అమలు చేయుటకు ప్రభుత్వం పూనుకోవటం ప్రశంసాపాత్రమైన విషయము. పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఏరకంగా అయితే జనరల్ ఎడ్మినిస్ట్రేటివ్ సెటప్‌లో ఒక భాగంగా కాకుండా, ఒక ప్రత్యేకమైన ప్రాముఖ్యతతో, ప్రత్యేకమైన స్టేటస్‌తో

కార్యక్రమాలను నిర్వహించటానికి అవకాశం ఉన్నదో, అదేవిధంగా యీ యాంటీ కరప్షన్ డిపార్టుమెంటు పేరింకా ఏపేరైనా పెట్టండి ఫరవాలేదు; యీ కృషికోసం నిపుణ్ణ మైనటువంటి ప్రత్యేకమైనటువంటి వ్యవస్థ; ఎడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ ఏది ఎవాల్వ్ చేసినప్పటికీ, దానికి ఒక ప్రత్యేకమైన స్థాయివుండాలి; స్థానం ఉండాలి. ఏ.పి. పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాదిరిగా ఇండిపెండెంట్ గా, ఒక ఇనిషియేటివ్ తో పనిచేయడానికి కావలసిన అధికారం ఇవ్వాలి ఆ ప్రకారంగా చేస్తే, సరైన పద్ధతిలో కార్యక్రమం జరుగుతుందని నా విశ్వాసం.

అధికార వికేంద్రీకరణ సూత్రాన్ని అంగీకరించి, పంచాయితీ రాజ్యాంగ విధానాన్ని అనుసరించి, పంచాయితీ సమితులను, జిల్లా పరిషత్ లను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో తగురీతి స్థాయిలో ఏర్పాటుచేసుకొని, వాటికి ప్రత్యేకమైన కొన్ని ముఖ్యమైన అధికారాలు అందజేయటం మనమందరం సంతోషించతగిన విషయము. గవర్నర్ గారి ప్రసంగములో ఉన్న ముఖ్యమైన విషయం ఏమంటే,— సోషల్ వెల్ ఫేర్ శాఖను జిల్లా పరిషత్ లకు అప్పగించటం జరిగిందని చెప్పబడింది. మైనర్ ఇరిగేషన్ వర్క్సును అమలుజరిపే బాధ్యత జిల్లా పరిషత్ లకు అప్పగించటం జరిగింది. మైనర్ ఇరిగేషన్ గురించి ప్రత్యేకమైన శ్రద్ధ రెవిన్యూడిపార్ట్ మెంట్ వారు తీసుకోవటంలేదని, అనేక సందర్భాలలో, అపోజిషన్ వారు, రూలింగ్ పార్టీ వారు కూడ ఆరోపణలు చేస్తున్నవిషయం మనకందరకు తెలిసినదే. అటువంటి ఆరోపణలకు అవకాశంలేకుండా స్థానికంగాఉన్న ప్రజాప్రతినిధులే జిల్లా స్థాయిలో మైనర్ ఇరిగేషన్ వర్క్సును అమలుచేయటానికి కావలసిన అవకాశాలు ఇవ్వటం అన్నది మనం యీ అధికార వికేంద్రీకరణ సూత్రంలో ఒక పటిష్టమైన, ప్రధానమైన భూమిక నిర్వహించటానికి కావలసిన అవకాశం కలిగించినట్లు అవుతుందని నేను సంపూర్ణంగా నమ్ముతున్నాను. ఈ రకమైనటువంటి, ప్రభుత్వం సాధించినటువంటి విజయాలను, చేసినటువంటి ఘనకార్యాలను చర్వితచర్వణంగా చెప్పుకోవటమేకాకుండా, మనం మనముందు ఉన్న సమస్యలను గుర్తించుకోవలసిన అవసరము ఉన్నది. వాటి పరిష్కారమార్గాన్ని మనం చూడవలసిన అవసరం ఉన్నది. ఇవి జాతీయసమస్యలు; ఆర్థిక సమస్యలు కాబట్టి వీటి పరిష్కారమార్గాన్ని అన్వేషించటంలో, రాజకీయ దృక్పథంతో, విభిన్న దృక్పథాలతో వ్యవహరించటం మంచిది కాదు. అభిప్రాయభేదాలతో విభిన్న దృక్పథాలలో, రాజకీయపార్టీల దృక్పథంతో మనం భేదాభిప్రాయాలనుమాత్రమే ఎంఫసైజ్ చేయటం అన్నది జరుగకుండా, మనం చేయగలిగిన, చేయవలసిన కార్యక్రమాలను కూడ ఆలోచన చేసుకోవలసి ఉంటుంది. ఈనాడు విపరీతంగా పెరుగుతున్న ఆహారధాన్యాల ధరలనుచూస్తే, ఆ ధరలపెరుగుదల దేశంలో చాలాభయంకర పరిస్థితులను ఏర్పాటుచేస్తుందేమోనని నాకు అనిపిస్తున్నది.

మనమధ్య తరగతి ప్రజల జీవన ప్రమాణం పెరిగాలనేది పంచవర్ష ప్రణాళికల లక్ష్యమై
ఉన్నది. ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచుటకు ఒక ప్రక్క ప్రయత్నిస్తూ, రెండవ
ప్రక్కన విపరీతంగా పెరిగిపోతున్న ఆహారదినుసుల ధరలను అరికట్టుటకు ప్రయ
త్నించకుండా ఉండుటవలన, పొందవలసిన ప్రయోజనాన్ని ప్రజలు పొందలేకుండా
ఉన్నారు. ప్రజల ఆదాయం ఎంత పెరుగుతున్నప్పటికి, దాని సత్ఫలితము ప్రజలకు
అందనటువంటి పరిస్థితి ఏర్పడుతోంది. ఆహార పదార్థాల ధరల పెరుగుదలవల్ల
ప్రజల జీవన ప్రమాణం పెంచాలనేటటువంటి ప్రణాళికా లక్ష్యమునకే దెబ్బతగులు
తోందనే విషయాన్ని మనం గమనించవలసిన అవసరం ఉన్నది. కాబట్టి మొట్టమొదట
ధరల స్థిరీకరణ కావాలి. దానికోసము మనము తీవ్రమైన ప్రయత్నము చేయవలసిన
అవసరము ఉన్నది. మనం అమలు జరుపుతున్న ఎకనమిక్ డెవలప్‌మెంట్
ప్రోగ్రామ్స్ తాలూకు బెనిఫిట్స్, గెయిన్స్, ధరలు స్థిరపడేవరకు, సామాన్యమైన
మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండవు. హయ్యర్ అప్పర్ క్లాసెస్‌లో ఉన్న
వారికి, బిజినెస్ పీపుల్‌కు, ట్రేడర్స్‌కు, కంట్రాక్టర్సుకు మాత్రమే యీ డెవలప్
మెంట్ యాక్టివిటీస్ తాలూకు బెనిఫిట్స్, గెయిన్స్ అందుబాటులో ఉంటాయి తప్ప,
సామాన్యమైనటువంటి మధ్యతరగతి ప్రజలకు వాటివల్ల బెనిఫిట్ పొందే అవకాశం
ఏర్పడదు. ఉదాహరణకు 50 కోట్లు ఖర్చుపెట్టి మనం ఒక ప్రాజెక్టు నిర్మాణము
చేయటానికి పూనుకొన్నప్పుడు, ఆ నిర్మాణము అయ్యేటటువంటి ప్రాజెక్టు తాలూకు
ఫలితం పది సంవత్సరాల తర్వాత ఉన్నటువంటి ప్రజలు పొందుతారుకాని ఇప్పటి
సామాన్య ప్రజానీకానికి ఆ ప్రాజెక్టుయొక్క ఫలితం పొందే అవకాశం లేదు. కాని,
అక్కడ పనిచేస్తున్నటువంటి కంట్రాక్టర్స్, ట్రేడర్స్, మరుక్షణమే ఆ ప్రాజెక్టు
యొక్క ఫలితాలను పొందుతారు; ప్రజలయొక్క ఆలోచన, ధోరణి ఆ రకంగా
ఉంటుంది. సామాన్యమైన మధ్యతరగతి ప్రజలకు యీ డెవలప్‌మెంట్ యాక్టివిటీస్
తాలూకు ప్రయోజనం కలగాలంటే, ధరలు స్టెబిలైజ్ కావలసిన అవసరం ఉన్నది.
మనము డెమాక్రటిక్ ప్లానింగ్‌ను స్వీకరించి ఉన్నాము. ప్రజాస్వామిక పద్ధతిలో
ప్రణాళికా నిర్వహణకు పూనుకొన్నప్పుడు, ప్రజల సహకారం చాలవరకు పొంద
వలసిన అవసరము ఉన్నది. ప్రజలు ఇచ్చే సహకారముమీదనే ప్రణాళికా విజయం
చాలవరకు ఆధారపడి ఉంటుంది మన రాష్ట్రంలో హెచ్చు భాగంగా ఉన్నటువంటి
మధ్యతరగతి ప్రజల సహకారం మనకు లభించుటకు ధరల స్థిరీకరణ చాలవరకు
అవసరమని నేను మనవి చేస్తున్నాను. ధరలు, ధరలు అన్నప్పుడు — ఆహార వస్తు
వుల ధరలు అనేది స్పష్టంగా తెలిపోతోంది. సామాన్య ప్రజలు తమకు వచ్చే ఆదా
యంలో నూటికి 80 వంతులు కేవలం ఆహారదినుసుల కొరకే ఖర్చుపెట్టటం జరుగు
తోంది కాబట్టి, ఆహారదినుసుల ధరవరలు పైబడి మొత్తం వారి జీవిత విధానంమీద
ప్రధానమైన ప్రాబల్యం వహించినటువంటి స్థితికూడ ఉన్నది. అది మనం మరచి

పోతూవుంటుంది. [illegible] తక్కువస్థాయిలో ఉన్నాయి. తదనంతరం, కొంతకాలం పోయిన తర్వాత, పనికి ఉపయోగిస్తున్న దగ్గరికి వెడితే పడేసిన తర్వాత వాటి ధరలు [illegible] పెరిగిపోయే దుస్థితి ఏర్పడుతోంది. ధరలు పెరుగుతున్నప్పుడు మధ్య వర్తులు లాభం పొందుతున్నారుగాని, ఆ లాభం రైతులు పొందటంలేదనే సంగతి మనకు తెలియనిదికాదు. అందువల్ల [illegible] కాలంలో ఉన్న [illegible] స్థాయికి మధ్యన ఇంతకు మించిన పెరుగుదల ఉండకూడదని [illegible] ఒక నిర్ణయం మనం తీసుకొని, ముందుగానే ధరలు నిర్ణయం చేస్తే, ఒక [illegible] సాంఘిక న్యాయం అటు ఉత్పత్తిచేసిన మనిషికీ, ఇటు [illegible] ప్రజలకూ అందరికీ, కలుగుతుందని నేను మనవి చేస్తున్నాను.

ఇంతకు మించిన ముఖ్యమైన విషయం ఉన్నది. ఎగ్రికల్చరల్ ప్రొడ్యూస్ ఉన్నది. ఇండస్ట్రియల్ ప్రొడ్యూస్ ఉన్నది. ఈ రెండింటికీ [illegible] ధరల స్థాయిలో ఒక రకమైన ప్రపోర్షన్, రేషియో నిర్మాణం చేస్తే—ఇంతకు మించిన రేటుకు యీ రెండు పెరగటానికి వీల్లేదని నిర్ణయంచేస్తే—అటు ఇండస్ట్రియల్ సెక్టర్‌లో ఉన్న వ్యక్తులకుగాని ఇటు ఎగ్రికల్చర్ సెక్టర్‌లో ఉన్న వ్యక్తులకుగాని అన్యాయం జరుగుతుందనే అభిప్రాయం కలగటానికి అవకాశం ఉండదు. అటువంటి అనుమానం కలగటానికి వీలు చిక్కదు. అందుకు ప్రయత్నం ప్రభుత్వం చేస్తే బాగుంటుంది.

ఇంకో ముఖ్యమైన విషయం ఏమంటే,—అటు ధరలు పెరుగుతూంటే, ఇటు జీతాలు పెరగాలని కోరినట్లయితే, యీ రెండూ పెరుగుతుంటూ పోతూంటే, ప్రభుత్వము తట్టుకోవటం కష్టం అవుతుంది. అందుచేత ధరలను స్థిరపరచిన తర్వాత ప్రభుత్వం ఒకనిర్ణయం చేయవలసిన అవసరం ఉన్నది. టొటలిటేరియన్ కంట్రీస్‌లో ఇంతకుమించి ప్రణాళికాకాలంలో వేజ్ అడగటానికి వీల్లేదని నిర్ణయం చేస్తారు. ఎప్పటికప్పుడు వేజెస్ పెరగాలని కోరినట్లయితే, ప్రభుత్వం తట్టుకోవటం కష్టము కదా. కొంత సేక్రిఫైస్ కూడ అవసరముకదా. లేకపోతే మనము అభివృద్ధి సాధించ లేము; మనం కావాలనుకోనే భవిష్యత్తును తీర్చిదిద్దగలిగిన పరిస్థితి ఏర్పడదు. అందుచేత ప్రభుత్వం చట్టరూపంలో ఒక నిర్ణయంచేసి "ఇంతకు మించిన వేజెస్ అడగకూడదు" అని టొటలిటేరియన్ కంట్రీస్‌లో చేసినట్లుగా మనం చేసే అవకాశం లేదు. కాని ఒక విషయం మాత్రం చేయవచ్చును. ధరలు స్థిరపర్చటానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్న తర్వాత, వాలంటరీ ఎగ్రిమెంట్స్ ముఖ్యమైన ట్రేడ్ యూనియన్స్ అన్నింటితో మనం కుదుర్చుకోవచ్చు. ఈ విషయంలో ప్రభుత్వం ట్రేడ్ యూనియన్స్‌తో ప్రత్యేకంగా సంప్రతించవచ్చును. అందుకు ప్రభుత్వం ప్రయత్నం చేసే బాగుంటుందని మనవి చేసున్నాము. డెవలప్‌మెంట్ యాక్టివిటీస్‌కొరకు ప్రయో

ధనం కేవలం గుత్త వ్యాపారులకు, ట్రేడర్స్‌కు, కంట్రాక్టర్స్‌కు మాత్రమే లభిస్తున్నదనీ అనుమానం, భీతి మధ్య తరగతి ప్రజలలో కలగకుండా ఉండుటకు, భారీ ఎత్తున చేస్తున్నటువంటి పనులతోపాటు, చిన్నచిన్న ప్రాజెక్టులను, ఇండస్ట్రీస్‌ను నిర్మించుటకు ప్రభుత్వము పూనుకోవాలి. ఇందువల్ల డెవలెప్‌మెంటు యాక్టివిటీస్ యొక్క ప్రయోజనము, లాభము అందరికీ డిస్ట్రిబ్యూట్ అవుతుంది. కాబట్టి ఇందుకు ప్రభుత్వం వెంటనే కృషి చేయాలి. వీలయితే ప్రభుత్వమే యీ వర్క్స్ అన్ని తమ డిపార్ట్‌మెంట్స్ ద్వారా చేయటానికి పూనుకోవాలి. పబ్లిక్ సెక్టార్ తాలూకు రోల్ పెరగాలని, పబ్లిక్ సెక్టార్ ఎక్స్‌పేండ్ కావాలని, ఎక్స్‌పేండ్ అయినటువంటి పబ్లిక్ సెక్టార్‌వల్ల కలిగినటువంటి ప్రయోజనం ప్రభుత్వానిక, తద్వారా ప్రజలకు అంతమాత్రమే ఉంటుంది కాబట్టి కొందరికి విశ్వాసం కలుగుతుంది; ఉత్సాహం ఉంటుంది. ఆ ప్రయత్నం ప్రభుత్వం చేస్తే బాగుంటుందని నేను మనవిచేస్తున్నాను. రేపిడ్ డెవలప్‌మెంట్ కావాలి డెవలప్‌మెంట్ మాత్రమేకాదు, దేశంలో త్వరితగతిని తీవ్రమైన అభివృద్ధి మనం అనుకొన్నమేరకు సాధించగలిగితేనే ప్రజలకు సంతృప్తి కల్పించగలము. అప్పుడే ప్రజలలో ఉన్న అసంతృప్తిని పారద్రోలటానికి మనకు అవకాశం కలుగుతుంది. అనుక, పబ్లిక్ సెక్టార్ పెరగవలసిన అవసరంఉన్నది. అమెరికా, ఇంగ్లాండ్ దేశాలవారు ప్రయివేట్ సెక్టార్‌ద్వారా చాలా తక్కువ కాలంలో అభివృద్ధి పొందారన్నది నిజంకాదు. అమెరికాలో అభివృద్ధి సాధించటానికి 50 సంవత్సరాలు పట్టింది. ఇంగ్లండులో ప్రయివేట్ సెక్టార్ ద్వారా అభివృద్ధి సాధించటానికి 100 సంవత్సరాలు పట్టవలసిన పరిస్థితి ఏర్పడింది. అమెరికా పరిస్థితి ప్రత్యేకమైనది, అక్కడ జనబాహుళ్యము తక్కువ. అక్కడ అపారమైన వనరులున్నవి. అక్కడ ప్రత్యేకమైన సామాజిక, ఆర్థిక ఈవిల్స్ ఎరైజ్ కాకపోవడం కారణంగా వారు 50 సంవత్సరాలలో అభివృద్ధి సాధించగలిగారు. ఇంగ్లండులో మొత్తం అభివృద్ధి సాధించటానికి నూరు సంవత్సరాల కాలం పట్టింది.

అంతేకాదు. Private sector వల్ల ప్రయోజనం లేకపోవడమే కాదు. Private Sector కొన్ని విషయాలను నిర్లక్ష్యం చేస్తుంది, కొన్ని విషయాలను దృష్టిలో పెట్టుకోక పోవడంకూడ జరుగుతుంది. Industrialisation, urbanization వచ్చినతరువాతకూడ కొన్నిసమస్యలు ఉన్నాయి. Problem of housing, problem of health, sanitation, unemployment మొదలైన సమస్యలు ఉన్నాయి. ఇవి ఆర్థిక సామాజిక సమస్యలు. ఈ సమస్యలను private sector ఎదుర్కొనవలసిన అవసరంలేదు. వాటిని నిర్లక్ష్యం చేయడం జరుగుతుంది. 19 వ శతాబ్దంలో ఇంగ్లండు దేశంలో adult franchise లేదు కాబట్టి ప్రజలలో అసంతృప్తిఉన్నప్పటికీవారుదానినిభరించడమేతప్పవారికిఉన్నటువంటి

political power ను ఉపయోగించి ప్రభుత్వ వ్యవస్థను పతనంచేయుటానికి కావలసిన ప్రయత్నం వారు చేయలేదు. ఇక్కడ ఈ రోజు మనకు adult franchise ఉన్నది కనుక ప్రజలకు అసంతృప్తి కలిగినట్లయితే వారు వారికిఉన్న political power ఉపయోగించి ప్రభుత్వ వ్యవస్థను పతనంచేయడానికి ప్రయత్నంచేసే అవకాశం ఉన్నది. అందుచేత public sector ను పెంచడానికి ప్రయత్నం చేయాలని నేను మనవి చేస్తున్నాను. Public sector పెరిగినందువల్ల freedom దెబ్బతింటుందనే ప్రచారం ఉన్నదనే సంగతి నాదృష్టిలో ఉన్నది. కాని యిది కేవలం ప్రచారం మాత్రమే. కేవలం Private Sector మీద ఆధారపడిన దేశాలుకొన్ని ఉన్నాయి. ఆ దేశాలలో total business activity లో public sector కు ఉన్న ratio ను, మనదేశంలో total business activity లో public sector కు ఉన్న ratio ను పోల్చిచూచుకున్నట్లయితే ఇది ఎక్కువ కాదు. అందుచేత individual initiative చచ్చిపోతుందని, liberty and freedom పోతాయని ప్రచారం చేయవలసిన పనిలేదు. Government of India 1948 వ సంవత్సరంలో industrial policy ఒకటి నిర్ణయంచేసి ఏ పరిశ్రమనైనసరే ప్రభుత్వం అవసరం అనుకున్నట్లయితే స్వాధీనం చేసుకోవచ్చు అనగా జాతీయం చేయనచ్చునని. మరల 1956 వ సంవత్సరంలో కొన్ని పరిశ్రమలను ముట్టుకోము, కొన్ని పరిశ్రమలను మాత్రమే జాతీయంచేసే అవకాశం ఉన్నదని నిర్భయమైన పరిస్థితిని వాళ్ళకు కల్పించారు. Public sector పెరిగితేనే తప్ప, దాని తాలూకు full role అక్కడ play చేస్తేనే తప్ప దేశంలో మనం అనుకున్నటువంటి అభివృద్ధిని సాధించడం సాధ్యపడదని నేను మనవిచేస్తున్నాను.

ఇంకొక రకమైన భయంకరమైన పరిస్థితి దేశంలో ఉన్నది. ఇది వెంటనే మనకు కనబడకపోవచ్చు. కొద్ది సంవత్సరాలు పోయిన తరువాత తీవ్రమైనటువంటి క్లిష్టమైనటువంటి పరిస్థితులు దేశంలో ఏర్పడవచ్చుననే అనుమానం నాకు ఉన్నది. Growth of population enormous గా వున్నది. రాబోయే 10, 15 సంవత్సరాలలో దేశం ఏమవుతుందో, ఈ సమస్యనుఏరకంగా పట్టుకుంటామో, మూడవ పంచవర్ష ప్రణాళికను తయారు చేయడానికి పూనుకున్నటువంటి సమయంలోనే మనం దానిని గురించి ఆలోచన చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఒక ప్రక్క growth of population, రెండవ ప్రక్క unemployment మూడవ ప్రక్క ఆహార సమస్య ఈమూడు కలిపి చూచినట్లయితే ఎంత భయంకరమైన పరిస్థితి మనలను ఎదుర్కొంటూ ఉన్నదో ఊహించుకోవలసిన దుస్థితి ఏర్పడుతోంది first five year plan period లో జనబాహుళ్యం 1.5 శాతం ఉంటే second plan period లో 2 శాతంవరకు పెరిగిందని లెక్కలలో ఉన్నది.

ఇందులో కూడ మూడునుంచి 10 సంవత్సరాల వరకు వయస్సు ఉన్నపిల్లలతాలూకు లెక్కలను సరిగా తీసుకోవడం సాధ్యం కాదు. తీసుకోలేదని కూడ తెలియపరిచారు. దీనినిబట్టి సరైన లెక్కలు లేకపోయినప్పటికీ జనబాహుళ్యం విపరీతంగా పెరిగిపోతున్నదని తెలిసిపోతున్నది. ఒకప్పుడు Registrar General of Census వారు public గా చేసినటువంటి ప్రకటనలోనే ఈ రకంగా చెప్పారు. జనబాహుళ్యం అదుపులేకుండా పెరిగిపోయినట్లయితే దేశంలో ప్రతి అంగుళంమేర సాగుచేసినప్పటికీ పనిచేసే చేతుల సంఖ్య కంటే పోషించవలసిన నోరుల తాలుకు సంఖ్య పెరిగిపోతుందని ఆయన స్పష్టంగాచెప్పారు. Unemployment problem ను కూడ కలిపి మనం చూసుకున్నట్లైతే రాబోయే 15 సంవత్సరాలలో ఎవరికైతే మనం వృత్తి ఉపాధులు చూపించవలసి ఉన్నదో వారు అప్పుడే పుట్టి ఉన్నారు. ఇక ఈ 15 సంవత్సరాలలో క్రొత్తగా పుట్టబోయే మనుష్యుల తాలూకు పరిస్థితిని ఏ రకంగా ఎదుర్కొంటామో తెలియదు. Death rate ను పెంచడం ఎప్పుడైన సాధ్యమవుతుందేమోగాని birth rate ని తగ్గించడం మాత్రం సులువుగా సాధ్యంకాదు. అందుచేత పెరిగిపోతున్నటువంటి ఈ జన బాహుళ్యం భవిష్యత్తులో తీవ్రమైన క్లిష్టపరిస్థితులను దేశానికి అందిస్తుందనే అనుమానంతో నేను ఈ విషయాన్ని మనవిచేస్తున్నాను Birth Control measures ను ప్రచారంచేయాలి. దానికి కావలసిన డబ్బును ప్రత్యేకంగా కేటాయించాలని మనవి చేస్తున్నాను. Un-employment పరిస్థితి చూచినట్లయితే ఇదికూడ చాల విషాదకరంగా కనబడుతుంది. మొదటి ప్రణాళికా కాలంలో 4.62 లక్షల మంది ఆంధ్రలో un-employed గా ఉండిపోయారు. మొదటి ప్రణాళికలో నిరుద్యోగులుగా ఉన్నవారు $4\frac{1}{2}$ లక్షలు, new recruits in the labour market 8.68 లక్షలు ఉన్నారు. మొత్తం $13\frac{1}{2}$ లక్షలవరకు నిరుద్యోగులుగా ఉన్నారని తేలింది. State and Central schemes క్రింద ఉద్యోగాలు చూపించినటువంటి మనుష్యులను లెక్కచూసుకున్నట్లయితే 8.8 లక్షలమందికి ఉద్యోగాలు దొరికాయి. మొదట ప్లాన్ అంతానికి $4\frac{1}{2}$ లక్షల మంది నిరుద్యోగులుగా ఉంటే రెండవ plan అంతానికి, మూడవప్లాన్ ప్రారంభానికి రెండురెట్లు—8 లక్షలమంది నిరుద్యోగులుగా ఉండిపోతారు. National Sample Survey వారి ఉజ్జాయింపు అంచనాల ప్రకారం new recruits in the labour market Third Plan period లో 12 లక్షలమంది ఉంటారు. ఈ Plan periodలో 12 లక్షలమంది, పూర్వం ఉన్నవాళ్ళు 8 లక్షలమంది ఉంటే మరీ విపరీతమైన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ సమస్యను ఏ రకంగా పరిష్కారం చేయాలో తెలియనటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. అందుచేత ఒక bolder plan కావాలని మనవిచేస్తున్నాను. Regulation of prices ను అమలు చేయడానికి మనం ప్రయత్నం చేయాలి. Larger

investment కావాలి. expansion of public sector కావాలి. ఈ నాలుగో దాం ప్రధానమైన విషయాలు. మనం ప్రభుత్వం [illegible] కోట్లు ఖర్చుపెడతా మని అనుకొని [illegible] కోట్లకు ఏ పద్ధతులలో ఎందుకు దించవలసి వచ్చినదో ఆ వివరాలు నాకు తెలియకపోయినా అలా తగ్గించడం కన్న ఇంకా పెంచినట్లయితే సమ స్యకు equal గా ఉన్నామని ఋజువు చేసుకోగలిగి ఉండేవారమని నాకు అనిపి స్తున్నది. కేంద్రం [illegible] కోట్లు అని అనుకుంటే ఎందుచేత దానిని తగ్గించవలసి వచ్చిందని ఆలోచించుకున్నప్పుడు Reserve Bank వారు వేసేటటువంటి bulletin లో state finances గురించి వ్రాసినదానినిబట్టి కేంద్రప్రభుత్వం వారి అభీష్టాన్ని అనుసరించి మన ప్రణాళికను సంకుచితం చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతోంది అని స్పష్టమవుతున్నది. ఎప్పటికైన ఈ ప్రణాళిక యొక్క పరిధిని పెంచడానికి అవకాశం ఉన్నట్లయితే మంచిదే. Rigorous గా మనం prices ను regulate చేయడానికి ప్రయత్నించాలి. larger investment కావాలి. expansion of public sector కావాలి. అవే నేను తిరిగి తిరిగి మనవిచేస్తున్నాను.

Land reforms గురించి ప్రత్యేకంగా చర్చచేసే దానికి వేరే కాలం ఉన్నది. అప్పుడు దానిని చర్చ చేయడానికి వీలు ఉంటుంది. దానితో పాటు co-operative farming గురించి కూడ గవర్నరుగారి ప్రసంగంలో ఉన్న ట్లయితే నాకు హెచ్చు ఆనందం కలిగిఉండేది. Land ceiling అన్నప్పుడు ఇంతకు మించిన భూమి ఏ ఒక్కరిదగ్గర ఉండకూడదు. ఇంతకుమించి ఉండ కూడదు అనేది negative aspect క్రింద వస్తుంది. అంతకు తక్కువ ఉన్నవా టిని ఏమిచేయాలి ? అనేది ఒక positive aspect అవుతుంది. ఏమిచేయాలో సూచించవలసిన అవసరం ఉన్నది. ఇంతకుమించి భూవసతి ఉండడానికి వీలులేదు అనే negative aspect ను సూచించేది మాత్రమే Land Ceiling Bill అయినట్లయితే positive factor co-operative farming అవుతుంది. co-operative farming లేకపోయినట్లయితే Land Ceiling Bill అనవస రం అవుతుందని నేను మనవిచేస్తున్నాను. ఇది చాల ప్రధానమైన విషయం. Uneconomic holdings కొన్ని ఉన్నాయి. Uneconomic holdings వల్ల ప్రయోజనంలేదు. సేద్యం చేసినప్పటికి లాభసాటి కాదు. కుటుంబం జీవించడం సాధ్యంకాదు అని ఒప్పుకున్నా మరి ఆ Uneconomic holdingsను ఏమి చేయాలి ? వాటికి ఏ రకమైన సదుపాయం కల్పించడానికి మనం పూనుకున్నాం అనే విషయాలు ఆలోచించాలి. ఇదికూడ చాల అవసరం. "Uneconomic holdings ఉన్నా వాటి ఊసు మీరు ఎత్తకండి, మరచిపోండి" అని చెప్పినట్లయితే అది సరైనటువంటి విధానం కాదు. Uneconomic holdings నన్నిటిని

ఒకచోట pool చేసి co-operative farming చేయడమే మన తాలూకు విధి అవుతుందని నేను నమ్ముతున్నాను.

ఎకనమిక్ యాస్పెక్ట్ ఏ మాత్రము ఆలోచించకుండ, కేవలం రాజకీయమైన ఆలోచనతో దీనిని వ్యతిరేకించడం సరియైన పద్ధతికాదని మనవి చేస్తున్నాను. అయితే, ఇండివిడ్యువల్ లిబర్టీకి భంగం కలుగుతుందనే మరొక వాదన తీసుకువస్తున్నాను. అదేమి వాదమో నాకు అర్థం కావడంలేదు. కుగ్రామంలోనుండే బక్కచిక్కిన రైతుకు ఏ మాత్రం యీ నాడు వ్యక్తి స్వాతంత్ర్యం వుంది? ఒక ప్రక్కన భూస్వామివైన, మరొక ప్రక్క మనీలెండర్‌వైన యీ నాడతను అధారపడి వున్నాడు. గ్రామంలోని అనేకమైన యితర ఆర్థిక వత్తిడులకు అతనులోనై జీవితం గడపడమే ఒక సమస్యగా బ్రతుకుతున్నాడు. అందువలన ఆర్థిక సమస్యగా దీనిని ఆలోచించండి. తాను పడించే పంట యొక్క ఫలితాన్ని అతను పొందేందుకు అవకాశం కలుగనివ్వండి. అందుకు అగ్రికల్చరల్ కో-ఆపరేటివ్ ఫార్మింగ్ ఒక మార్గమని, అది తప్పక వుండితీరాలని మనవిజేస్తున్నాను. అయితే, దీనికి వ్యతిరేకత ముఖ్యంగా భూస్వాములనుండి, ఇండస్ట్రియలిస్టు నుంచి వస్తున్న విషయం కూడ మనం గమనించవలసియున్నది. కాని, చిన్న రైతాంగం నుండి మాత్రం దీనికి ఏ విధమైన వ్యతిరేకత రావడంలేదు. ఎవరైతే దేశంలో సోషలిజం వస్తుందని భయపడి వెనక్కి పరుగెడుతున్నారో వారు మాత్రమే యిందకు వ్యతిరేకిస్తున్నారు, ఇది ఒక్క వ్యవసాయిక రంగం నుండి మాత్రమేకాదు. పారిశ్రామిక రంగం నుండి కూడ యీ విధమైన వ్యతిరేకత వస్తున్నది. అందుకు కారణం ఒకటే. సోషలిస్టిక్ పాటర్న్ ఆఫ్ సొసైటీ స్థాపనకు మూడవ పంచవర్ష ప్రణాళికలో లక్ష్యంగా తీసుకున్న యీ సమయంలో, ఆర్థిక సమత్వము ఆచరణలో ప్రతిఫలించాలని కృషిచేస్తున్న యీ సమయంలో, పబ్లిక్ సెక్టార్‌లో ఎక్కువ అవకాశాలు కల్పించవలయుననుకుంటున్న యీ సమయంలో హెచ్చుమంది మామూలు ప్రజానీకాన్ని అణగదొక్కడానికి మాత్రమే యీ వ్యతిరేకత పారిశ్రామిక రంగంనుండి వస్తున్నది. ఇది ఆర్థిక సమస్య, రాజకీయమైన కారణాలు దీనికి ఎంతమాత్రం లేవు. కాని దీనికి రాజకీయమైన వాతావరణమును కల్పించడం ఎంతమాత్రం సరియైనది, సబబైనది కాదని మరొకసారి మనవిచేస్తున్నాను. దీనిని ఎదుర్కొనుట తప్పదని తెలియజేస్తున్నాను. చిన్నరైతును నిలబడేట్లుగా చేయడానికి కో-ఆపరేటివ్ ఫార్మింగ్ తప్ప యింకొక మార్గంలేదు. అందువలన దీనిని గురించి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొనవలసిన అవసరమున్నదని మనవిచేస్తున్నాను.

ఈ సందర్భంలోనే ఇర్రిగేషన్‌కు సంబంధించికూడ నేను ఒక విషయమును మనవిచేస్తున్నాను. రాష్ట్రవ్యాపితంగా వున్న పరిస్థితిని గురించి నేను సింహావలో

కనం చేయలేదు.కాని, మా జిల్లాకు సంబంధించి చెబుతాను. ఈమధ్య ముఖ్యమంత్రి గారు, ఇరిగేషన్ శాఖామాత్యులు మాజిల్లాకు విచ్చేశారు. అచటి పరిస్థితులనువారు పరిశీలించి వున్నారు. ఆప్రయత్నం ఊరికనే పోతుందనే నమ్మకంలో నేను లేను. రాయసాగర్ ప్రాజెక్టు విషయమున్నది. ప్రత్యేకంగా మాస్టర్‌ప్లాన్ నొకటి తయారుచేయుటయైనదని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. మాది చాల వెనుకబడిన జిల్లా. ముఖ్యంగా ఇరిగేషన్ సౌకర్యాలకు సంబంధించి పూర్తిగా వెనుకబడివున్న జిల్లా. ఆ విషయాన్ని ఇర్రిగేషన్ శాఖామాత్యులు అంగీకరించారుకూడ అందువలన, మాస్టర్ ప్లాన్ తయారుచేసే సమయంలో యీ జిల్లాలోని అవసరములను, వసతులను దృష్టియందుంచుకుని యీ జిల్లా అభివృద్ధికి కృషిచేయవలసిందిగా కోరుచున్నాను, మాకు మూడు నదులున్నవి, వాటిపై మూడు ప్రాజెక్టులున్నవి. ఆ మూడు ప్రాజెక్ట్సులో గట్టికొండ ప్రాజెక్టు ఒకటి. దానిని మంత్రిగారు చూశారు, అక్కడవున్న నీటిని ఆప్రాంతములోని రైతాంగమునకు అందజేయక విశాఖపట్నం లోని ప్రజలు త్రాగడానికి తీసుకువెడుతున్నారు. మంచిదే. అయితే యింకొక విధమైన మార్గమున్నప్పుడు ఆ నీటిని యిక్కడి రైతాంగముకొరకు ఉంచవచ్చును. కనుక ఆవిధముగా చేయవలసినదని వారి కోరికను యింకొకసారి యిక్కడ తెలియ చేస్తున్నాను. శారదానదిపై రైవాడ. పల్లపుకొండ అనేవి వున్నవి. ఈ రెంటికి ఒకే రకమైన వైరుధ్యం యీ మధ్య చూపించి నప్పటికి, నాకుమాత్రం ఆ విధమైన వైరుధ్యం కనబడడం లేదు. రైవాడ ప్రాజెక్టు నిర్మాణముచేయవచ్చును. అదేవిధంగా పల్లపుకొండ ప్రాజెక్టు నిర్మాణమునుకూడ చేయవచ్చును. ఈ మూడు స్కీములు కొన్నిలక్షల ఎకరాలకు నీరు సరఫరాచేయగలవి. ఈ మూడు స్కీములను ప్రభుత్వం అమలుజేస్తుందనే నమ్మకం నాకు ఉన్నది. ప్రక్కనేవున్న శ్రీకాకుళం జిల్లాకు దాదాపు 15 కోట్లరూపాయల చిల్లర ప్రభుత్వం ఖర్చుచెయడానికి నిర్ణయంచేస్తున్నది. ఈ మూడు స్కీములకొరకు రెండుకోట్లకంటె ఎక్కువకాదు. అందువలన ప్రక్కనే వున్న జిల్లాలో ప్రభుత్వం చేయబోతున్న ఖర్చులో కనీసం ఆరవవంతయినా మా జిల్లాలో ఖర్చుచేయడానికి పూనుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

చివరిసారిగా మరొక విషయమును మనవిజేసి నా ఉపన్యాసమును ముగిస్తాను. దేశంలోవున్న పరిస్థితులన్నీ అందరికీ తెలుసు. ఉన్న సమస్యలు అందరికీ తెలుసు. అందువలన ఆశయాల సాధనకు అందరికీ అంగీకృతమైన మార్గము అవలంబించడం అవసరమని నేను భావిస్తున్నాను. ఈ రోజున అందరికీ సమానమైన ఆశయా లున్నాయి. ఆదర్శాలున్నాయి. సోషలిజం కావాలి, ప్రజాస్వామ్యం కావాలి ; అధికార వికేంద్రీకరణ కావాలి; ప్రణాళికాబద్ధమైన పురోగమనం కావాలి. అయితే వివరాలలో, అంశాలలో కొన్ని తేడాలు వుండవచ్చు. వాటిని అవసరమైన మేరకు

చర్చించి, అంగీకరించి కార్యక్రమాలను ఆచరణలో పెట్టాలి. ఆ విధంగా ముందుకు పోవచ్చును అని నేను భావిస్తున్నాను. నా అభిప్రాయాలను వ్యక్తం చేయుటకు యీ అవకాశమును కల్పించినందుకు మీకు ధన్యవాదములర్పిస్తున్నాను. రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవలసిన బాధ్యత యువకులు, ఉత్సాహవంతులు, ప్రతిభావంతులైన మన ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారిపై పడింది. పరిపాలనా దక్షతకలిగిన వారు యీ గురుతమైన బాధ్యతను తమ ఆధ్వర్యమున విజయవంత మొనర్పగలమని, ముందడుగు వేయగలమని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : గౌరవసభ్యులకు ఒక విషయము మనవిజేయదలచాను.

"On such day or days or part of any day, the Assembly shall be at liberty to discuss the matters referred to in such address." అని ఉన్నది.

.తమరు గవర్నరు అడ్రెసుపై ప్రసంగించేటప్పుడు అందులో చెప్పబడ్డ వి: యాలనుగురించి మాత్రమే మాట్లాడవలయునుగాని, (రెలవెంట్ విషయములు మాత్రమే) యితర విషయములు, ఇందుతో సంబంధములేనివాటిని వేటిని ఎసుకరా ద్దని నేను తెలియ జేస్తున్నాను. సవరణలు కూడ అదే మోస్తరుగా వుండవలయున

"Amendments will be moved to such motion (thanks in such form as may be considered appropriat by the Speaker." అనికూడ ఉన్నది.

రేపు 1.00 గం. లోపల సవరణలు యివ్వదలయునసుకున్నవారు యివ్వ వచ్చును. పనికిరానివాటిని నేను కొట్టివేస్తాను. పీలైనంతవరకు లిబరల్‌గా చూస్తాన 11.00 గంటలకు బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశమవుతుంది. ఈ సభ యిం టితోవాయిదా వేయడమవుతున్నది. రేపు ఉదయం 8.30 గం. లకు తిరిగి సమావే మవుదాము.

The House then Adjourned till Half Past Eight of th clock on Friday, the 24th June, 1960.